కర్నూలు । నంద్యాల
వార్త
10 జూన్, 2024 | సోమవారం | పేజీలు 4

# మందుబాబులకు.. గుడ్ న్యూస్..!

- ఏపీలో పాత బ్రాండ్ల మద్యం అమ్మకాలు
- తాగుబోతుల వ్యతిరేఖత నేపథ్యంలో తాజా ప్రభుత్వ నిర్ణయం

**మందు బాబులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఇక నుంచి తెలంగాణకు వెళ్లి గుట్టుగా మద్యం తాగి రావలసిన అవసరం లేదని చెప్పింది. దర్జాగా మన ప్రాంతంలోనే మంచి బ్రాండ్ మద్యం తాగవచ్చునని చెబుతోంది. అందునా సరసమైన ధరలకే మందు అమ్ముతామంటోంది. జే బ్రాండ్ మద్యం రాక ముందు అందుబాటులో ఉన్న మద్యం బ్రాండ్లను అందుబాటులోకి తీసుకురానుంది. అంతే కాదు ప్రభుత్వ మద్యం దుకాణాలకు చరమగీతం పలుకనుంది. గతంలో లాగా మళ్లీ మద్యం షాపులకు టెండర్లు పిలిచి ప్రైవేటు ఆధ్వర్యంలో మందు షాపులు తెరువనుంది. దీంతో ఇటు మందుబాబులకు ఫుల్ ఖుషీ... అటు ప్రభుత్వ ఖజానాకు ఫుల్ ఆదాయం. బీ రెడీ టూ ఎంజాయ్ లిక్కర్...**





**కర్నూలు, జూన్ 09, ప్రభాతవార్త :** ఈ నెల 12న చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఆ వెంటనే జగన్ ప్రభుత్వంలో తీవ్ర విమర్శలకు కారణ మైన లిక్కర్ పాలసీ రద్దుకు సిద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది. అదే సమయంలో ప్రస్తుతం ఇబ్బంది కరంగా మారిన మద్యం అమ్మక విధానం రద్దు చేస్తూ.. పాత పాలసీ ప్రకటించనున్నారు. దీంతో పాటుగా పాత బ్రాండ్ మద్యం అమ్మకాల ప్రారంభానికి రంగం సిద్ధం అవుతోంది. లిక్కర్ లవర్స్ కు గుడ్ న్యూస్ చెప్పేందుకు ఏపీలో కొత్త ప్రభుత్వం సమాయత్తం అవుతోంది. ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు చేపట్టిన తరువాత ప్రస్తుత లిక్కర్ పాలసీ రద్దు దిశగా నిర్ణయం ఉంటుందని తెలుస్తోంది. ప్రస్తుత లిక్కర్ పాలసీ పైన పెద్ద ఎత్తున అవినీతి ఆరోపణలు ఉన్నాయి. నాసిరకం మద్యం అధిక ధరలకు విక్రయిస్తున్నారంటూ మందుబాబుల్లో ఆగ్రహం ఉంది. గతంలో తాము తీసుకునే బ్రాండ్లు అందుబాటులో లేకపోవడంతో మందు బాబులు అనేక ఇబ్బందులు పడ్డారు. ఊరూపేరూ లేని బ్రాండ్లు తెచ్చారంటూ అప్పటి విపక్షనేత చంద్రబాబు కూడా ప్రతి సభలో విమర్శలు చేస్తూ వచ్చారు. తాము అధికారంలోకి రాగానే అన్ని నాణ్యత కలిగిన బ్రాండ్లను మాత్రమే అందుబాటులో ఉంచుతామని ప్రతి సభలో ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. ఏపీలో మద్యం దుకాణాలు ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుపుతున్నారు. కొత్త ప్రభుత్వం ఈ విధానం రద్దు చేసి తిరిగి ఆక్షన్ ద్వారా బార్లు, మద్యం దుకాణాలు కేటాయించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. దీనివల్ల మద్యం ద్వారా వచ్చే ఆదాయం భారీగా పెరుగుతుందని ప్రభుత్వం భావిస్తుంది. ఇందుకు సంబంధించిన కసరత్తులు ఇప్పటికే ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు ప్రారంభించినట్లు సమాచారం. ప్రయివేటు వ్యక్తులకు మద్యం దుకాణాలను అప్పగించడం ద్వారా ప్రభుత్వానికి ఆదాయానికి పెరగడమే కాకుండా మద్యం రేట్లు కూడా తగ్గుతాయని భావిస్తున్నారు. అదే సమయంలో జగన్ ప్రభుత్వానికి ముందు అందుబాటులో ఉన్న విధంగానే అన్నిరకాల మద్యం బ్రాండ్లు మందుబాబులకు అందుబాటులోకి రానున్నాయి. ప్రస్తుత డిస్టలరీలను రద్దు చేస్తూ...తిరిగి కొత్త మద్యం దుకాణాలకు డిపాజిట్ ధరలను నిర్ణయించనున్నారు. గతంలో అమలు చేసిన మద్యం విధానం పైన ఆరోపణలు ఉండటంతో విచారణ చేయించే అవకాశం ఉందని తెలుస్తోంది. అయితే, కొత్త ప్రభుత్వం వస్తూనే పాత మద్యం బ్రాండ్లను అందుబాటులోకి తీసుకురావటంతో మందుబాబులకు రిలీఫ్ దక్కనుంది.

# వరుణుడు.. కరుణ చూపిన వేళ..!

- తొలకరి జల్లులకు పులకరించిన పుడమి..
- తొలకరి వర్షాలకే పడిన విత్తనం..

**నిన్నటి మొన్నటి వరకు పంట పొలాలకు వెళ్లాలంటే భయపడిన రైతన్న రోహిణీ కార్తె చివరిలో మృగశిర కార్తె పారంభంలో కురిసిన తొలకరి వర్షాలకు పంటలు వేసుకునేందుకు ముందస్తు ప్రణాళికతో సిద్ధమై పొలాల్లో విత్తనాలువేస్తున్నారు. ఆదివారం పొలాలల్లో రైతుల సందడి కనిపించింది. రైతుల కళ్లలో ఆనందం వెల్లివిరసింది.. తొలిసారిగాకురిసిన జల్లులకు దుక్కులు దున్నుకుని పొలాలను సాగుకు సిద్ధం చేసుకున్నారు.**



**కోసిగి, జూన్ 9, ప్రభాతవార్త :** కోసిగి లాంటి వెనుకబడిన ప్రాంతంలో గత 15 సంవత్సరాల క్రితం రోహిణీ కార్తెలో పడిన జల్లులకు వేరుశనగ, జొన్న, పత్తి విపరీతంగా పండి రైతులను లాభాల బాటలో నడిపించడంతో ఈ సారి కూడా మృగశిర కార్తెలో కురిసిన వర్షాలకు కోసిగి మండలంలో 800 హెక్టారుల్లో వర్షాధార పంటలైన వేరుశనగ, జొన్న, ఆముదంతో పాటు అంతర్ పంటలైన కంది, పత్తి లాంటివి వేసుకున్నారు. మామూలుగా జూన్ 11నుండి ఆగస్టు 10వ తేది వరకు వేరుశనగ పంటకు అనువైన సమయం. అయితేముందు జాగ్రత్తగా కోసిగి ప్రాంత రైతులు దుక్కులు దున్నుకుని వ్యవసాయానికి సిద్ధమయ్యారు. వర్షం కోసం ఎదురుచూడసాగారు. దీంతో గత వారం రోజులుగా వచ్చిన వర్షాలకు విత్తు వేశారు. 15రోజుల క్రితమే విత్తన శుద్ధి చేసుకునిసిద్ధంగా ఉన్న రైతులకు వరుణ దేవుడు కరుణ చూపడంతో ధైర్యం చేసి విత్తనాలు వేశారు. ఈసారి రుతుపవనాలు అనుకున్న సమయానికి రావడంతో రైతులు పులకరించి పోయారు..దీంతో తొలకరి పులకరింత కు ముంగారి పంటలువేయడం కోసం భూమి చదునుతోపాటు అవసరమైన పోటాష్, నత్రజని ఎరువులు వేసి సాగుకు అనుకూలంగా మార్చుకుని రోహిణీ కార్తె చివరి సమయంలో పడిన వర్షాలకు వ్యవసాయం చేసేందుకు జిల్లాలోని రైతాంగం సిద్ధమయ్యారు. ఈ సమయంలో 105 రోజుల్లో వచ్చే స్వల్పకాలిక పంటలు వేసుకుని లాభాలు గడించవచ్చునన్నారు. విత్తు ముందుగా పడిందని, ఇంకా పలుచోట్ల దుక్కులు దున్నే పనిలోనే ఉన్నట్లు పలువురు రైతులు తెలిపారు. వర్షాభావ పరిస్థితులపై పంటలు సాగు ఉంటుందని, పాడిరైతులకు అవసరమైన పశుగ్రాసం కోసం గడ్డి విత్తనాలను కూడా ప్రభుత్వం ఉచితంగా అందించాలని ఆశ భావం వ్యక్తం చేశారు.





# నియోజకవర్గ అభివృద్ధి..టిడిపితోనే సాధ్యం..!

- ఆదివారం పట్టణంలో విజయోత్సవంలో తెలుగు తమ్ముళ్లు
- నియోజకవర్గ అభివృద్ధి సంక్షేమంపై దృష్టి సారించండి
- రైతన్నలకు సాగునీరు, నియోజకవర్గ ప్రజలకు శాశ్విత పనులు
- సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలను అమలు చేయడమే టిడిపి లక్ష్యం - ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి

**ఆత్మకూరు జూన్09,ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎన్‌డిఏ కూటమి అధికారంలోకి రావడంతో నియోజకవర్గ ప్రజలకు శాశ్వితమైన పనులను చేసి నా జీవితం అంతా ప్రజాసేవకే అంకితం చేస్తానని శ్రీశైలం నియోజకవర్గం శాసన సభ్యులు బుడ్డా రాజశేఖరరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలో విజయోత్సవ ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా నంద్యాల టర్నింగ్ నుంచి టిడిపి సీనియర్ నాయకులు భారీ గజమాలతో సత్కరించి ప్రచార రథం వాహనంపై ర్యాలీగా పెద్దఎత్తున్న తరలి వచ్చారు. అనంతరం ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లులు అర్పించారు. తెలుగు తమ్ముళ్లు ఏర్పాటుచేసిన కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో బుడ్డా రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గంలో అభివృద్ధి చేయాలంటే టిడిపి ప్రభుత్వంతోనే సాద్యమవుతుందని తెలిపారు. ముఖ్యంగా పట్టణ ప్రజలకు శాశ్వితంగా నిలచి పోయో అభివృద్ధి పనులపై నాయకులు, కార్యకర్తలు దృష్టి సారించాలని తెలిపారు. మూడు నెలలోపు బూత్ కన్వీనర్లు, క్లస్టర్లు,పార్టీ ఇంచార్జీలు కలసి ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని వివరించారు. గెలుపు ఓటమిలు పక్కన పెడితే అడ్రస్సు లేని నాయకులను ఎన్నుకుంటే ఇలాగే



ఉంటుందని విమర్శించారు. అధికారంలో ఉన్నంత వరకు ప్రజల వద్ద ఉండి అధికారం పోయో సరికి మాజీ ఎంఎల్ఏ శిల్పా చక్రపాణిరెడ్డిని నియోజకవర్గంలో కనుమరుగైయారని విమర్శించారు. గెలిచిన, ఓడిన నియోజకవర్గంలోనే ప్రజా శ్రేయోస్సు కోసమే తమ జీవితం అంతా అంకితం చేయడం జరిగిందని వివరించారు. గత టిడిపి ప్రభుత్వంలో శ్రీశైలం నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలకు రూ.22కోట్లకు పైగా నిధులు పంపిణి చేయడం జరిగిందని తెలియజేశారు. మళ్లీ రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి రావడంతో ఆనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద కుటుంబీకులు అందరు తమ బిల్లులను జాగ్రత్తగా అందుబాటులో..

2లో



# కాతా.. మొదలైంది..!




## చక్రం తిప్పిన కాతా కుటుంబం..

- ఏ పదవి వరించనుందో...
- నామినేటెడ్ పోస్టులకు పలువురు నేతలు

**నందికొట్కూరు నియోజక.. వర్గంలో నాయకుల గెలుపు, ఓటములు, కర్త కర్మ క్రియలను శాసించే కీలక నేత ఉమ్మడి కర్నూలు జిల్లా డీసీసీ మాజీ చైర్మన్ కాతా అంకిరెడ్డి. అయితే కాతా కుటుంబం సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి పై చేయి సాధించి తన పట్టు నిలుపుకొని తమ కాతా మొదలు పెట్టారు. నందికొట్కూరు నియోజకవర్గంలోని మండలంలో ఎదురులేని నాయకుడిగా కాతా తన రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగించి స్వర్గస్థులయ్యారు. అయితే కాతా వారసత్వం గత కొంతకాలంగా రాజకీయంగా కొంత ఒడిదుడుకులకు లోనైనా ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పై చేయి సాధించి తమ పట్టును బిగించారు. మరి వీరికి ఏ మేరకు ప్రాధాన్యత ఉంటుందో, ఏ స్థాయి పదవి వరించనుంది.**

**మిడుతూరు, జూన్09, ప్రభాతవార్త:** నియోజకవర్గంలో, స్థానికంగా ఏ ఎన్నికలు వచ్చినా సామాన్యుడిని సైతం ఎన్నికల బరిలో నిలిపి గెలుపు కైవసం చేసుకుని రాజకీయాల్లో కీలక పాత్ర పోసించే సత్తా ఉన్న నాయకుడు జిల్లా డీసీసీ మాజీ చైర్మన్ కాతా అంకిరెడ్డి. కాతా మరణించాక రాజకీయ వారసుడిగా మండల టీడీపీ కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి పగ్గాలు చేతపట్టాడు. అయినా అతనికి కొన్ని రోజులు పరిస్థితులు అనుకూలించలేదు. కాతా రమేష్‌రెడ్డి పిన తండ్రి కాతా రామచంద్రారెడ్డితో పాటు కుటుంబ సభ్యులంతా కలిసి సార్వత్రిక ఎన్నికల్లో తమ సత్తా చాటారు. 2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైకాపా అభ్యర్థికి మిడుతూరు మండలం నుంచి దాదాపు 11 వేల మెజార్టీ తెచ్చిపెట్టింది. ఈసారి జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మిడుతూరు మండలం నుంచి దాదాపు 900 మెజార్టీని సాధించింది. అంటే గత భారీ మెజార్టీని తగ్గించి టీడీపీ మెజార్టీ వచ్చేవిధంగా పరిస్థితులు మారాయి. అదేవిధంగా నంద్యాల పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి బైరెడ్డి శబరి గెలుపులో కూడా వీరంతా సహకరించారు. ఎందుకంటే నియోజక వర్గంలో ఎమ్మెల్యేలకు భారీ మెజార్టీ తెచ్చిపెట్టి గెలుపు ఓటములు శాసిం చేది మిడుతూరు మండ లం. మరి గతంలో ఇలాంటి చరిత్ర ఉన్నందుకే కాతా అంకిరెడ్డికి జిల్లాస్థాయి డీసీసీ చైర్మన్ పదవి దక్కింది. మరి అందరి అంచనాలను తలకిందులు చేస్తూ ఎమ్మెల్యే అభ్యర్థి గిత్త జయసూర్య గెలుపు వరించేవిధంగా మిడుతూరు మండలం శాసించింది. మరి ఇప్పుడు అందరూ దృష్టి నామినేటెడ్ పోస్టులపై పడింది. ఇప్పటికే...









• వివరాలు 2లో



# శ్రీమఠంలో భక్తుల రద్దీ..!

**మంత్రాలయం,జూన్ 9,ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో ఆదివారం భక్తుల రద్దీ కొనసాగింది. సెలవురోజు కావడంతో స్వామివారి దర్శనానికి భక్తులు పోటెత్తారు.పరిమళ ప్రసాద కౌంటర్లు,క్యూలైన్‌లు, అన్నపూర్ణ భోజనశాల,తుంగభద్ర నదీతీరం తదితర ప్రాంతాలుభక్తులతో కిక్కిరిసాయి.భక్తులు స్వామివారిని దర్శించుకొని పీఠాధిపతి ఆశీర్వాదం పొందారు.ఏపినుండే కాక పక్కనున్న తెలంగాణ,కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు తదితర రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీర్వాదం పొందారు.



# చైతన్య పాఠశాలకు.. దారి ఎటు..!?

- పాఠశాల అత్యంత సమీపంలో విధ్యుత్ ట్రాన్స్‌పార్మ్
- చుట్టు సినిమాలు హోటల్స్

**ఇక మూడు రోజులలో పాఠశాలలు పునప్రారంభ మవుతున్న పట్టణంలోని చైతన్య పాఠశాల సమస్యల వలయంలో కొట్టుకుమిట్టాడుతుంది. రాష్టంలోనే గుర్తింపు ఉన్న చైతన్య విద్యాసంస్థలు. నందికొట్కూరులో మాత్రం చైతన్య పాఠశాలకు విద్యార్థులకు పాఠశాలలోకి వెళ్ళేందుకు కూడ సరైన దారిలేక లోపలికి వెళ్ళేందుకు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వెళ్ళాలిసిందే. పాఠశాల ప్రధాన ద్వారం ముందర అత్యంత సమీపంలో పెద్ద విధ్యుత్ ట్రాన్స్‌పార్మ్ దానిని దాటు కొని ఇరుకైన దారిలో చాల జాగ్రత్తగా లోపలికి వెళ్ళాలి. ఏమాత్రం అదమరిచిన ఊహించని పరిణామాలు చోటు చేసుకొనే ప్రమాదం పొంచి ఉంది. చిన్నారులను వదిలి పెట్టేందుకు వచ్చిన తల్లి దండ్రులు సైతం ఆంధోళనకు గురి అవుతున్నారు.**



**నందికొట్కూరు,జూన్ 9, ప్రభాతవార్త:** పేరుకు కార్పోరేట్ స్థాయి వేలాది రూపాయల ఫీజులు కట్టించుకుంటున్నారని కనీసం విద్యార్థులకు దారిలేదు, ఆటలాడుకునేందుకు గ్రౌండ్ లేదు అని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. అంతే కాక ఈ పాఠశాల చుట్టు హోటళ్ళు, సినిమా హాళ్ళు ఉండడంతో ఆప్రాంతమంత నిత్యం కిటకిటలాడుతు ఉంటుంది. ప్రభుత్వం క్రీడారంగానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నదని, ప్రభుత్వ నిభంధనల మేరకు తప్పని సరిగా క్రిడా మైదానం ఉండాలి, అయితే పట్టణంలోని పాఠశాలలు మాత్రం తమ పాఠశాల క్రీడామైదానం ఊరిబయట ఉన్నట్లుగా అధికారులకు చూపుతునా న్నరు. పర్యవేక్షించాల్సి న అధికారులు పాఠశాల యాజమాన్యంతో కుమ్మక్కు కావడంతో క్రీడామైదానం కనుమరుగు అవుతన్నది, చదువు చెబుతున్నామా లేదా అనే దోరణితో పాఠశాలలు నడుస్తున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైన సంభంధితత అధికారులు స్పంధించి పాఠశాల వద్ద పొంచి ఉన్న ప్రమాదాన్ని గురి ంచి తగుచర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ విషయంపై మండల విధ్యాధికారిని వివరణ కోరగా ఆమె స్పంధించలేదు.

# బీసీ రాజారెడ్డి ఇంటి వద్ద అభిమానుల సంబరం

- ఆరు రోజులుగా కొనసాగుతున్న విజయోత్సవ సంబరాలు
- బీసీ రాజారెడ్డికి శుభాకాంక్షలు తెలిపేందుకు తరలివస్తున్న అభిమానులు
- తమ నాయకుడికి శాలువలు కప్పి పూలమాలలతో ముంచెత్తుతున్న అభిమానులు
- బాణసంచా కాల్చి కేకులు కట్‌చేసి సంబరాలు
- బీసీ జనార్దన్‌రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమానికి సరికొత్త బాటలు వేస్తాం
- మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి

**బనగానపల్లెరూరల్ ,జూన్ 9, ప్రభాతవార్త:** బనగానపల్లె ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి సోదరుడు, బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి స్వగృహం వద్ద అభిమానుల సంబరాలు మిన్నంటుతున్నాయి. 2024 అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బనగానపల్లె టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బీసీ జనార్దన్‌రెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధించారు. అప్పటి నుంచి ఆరు రోజులుగా బీసీ రాజారెడ్డి ఇంటి వద్ద ఏకధాటిగా అభిమానుల సంబరాలు మిన్నంటుతున్నాయి. నియోజకవర్గంలోని ఆయా గ్రామాలకు చెందిన ప్రజలతోపాటు బనగానపల్లె పట్టణ ప్రజలు, బీసీ కుటుంబ అభిమానులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, అనధికారులు భారీ ఎత్తున బీసీ రాజారెడ్డి ఇంటి వద్దకు తరలివచ్చి ఆయనకు హార్థిక శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. అదే విధంగా బీసీ రాజారెడ్డికి భారీ గజమాలలు వేస్తూ శాలువలు కప్పి సత్కరిస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. ప్రతి రోజు విజయోత్సవ సంబరాలతో అభిమానుల తాకిడితో బీసీ రాజారెడ్డి ఇంటి వద్ద పండుగ వాతావరణం నెలకొంది. బనగానపల్లె నియోజకవర్గంలోని కోవెలకుంట్ల, అవుకు, సంజామల, కొలిమిగుండ్ల, బనగానపల్లెకు చెందిన ప్రజలు ప్రతి రోజు బీసీ రాజారెడ్డి కార్యాలయానికి వస్తూ ఆయనను పూలమాలలతో సత్కరిస్తూ శుభాకాంక్షలు తెలియజేసి బీసీ జనార్దన్‌రెడ్డి మంత్రి పదవి చేపట్టాలని ఆకాంక్షిస్తున్నారు. ఆయనకు తప్పకుండా ఆంధ్రప్రదేశ్ క్యాబినెట్‌లో ఉన్నతమైన మంత్రి పదవి లభించాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు బీసీ రాజారెడ్డికి తెలిపి తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు.



## కాతా.. మొదలైంది..!

**(మొదటి పేజీ తరువాయి ) :** పీరుసాహెబ్‌పేట సొసైటీ సింగిల్‌విండో ఛైర్మన్ తమ్మిదల నాగతులసిరెడ్డి తన పదవికి రాజీనామా చేసి నూతన వ్యక్తి ఎంపికకు మార్గం సుగమం చేశాడు. ఈ ఛైర్మన్ పదవికి చింతలపల్లి గ్రామ మాజీ సర్పంచ్ రెడ్డివారి వెంకటేశ్వరరెడ్డి, మిడుతూరుకు చెందిన కాతా రాజారెడ్డి, తలమడిపి గ్రామానికి చెందిన వంగాల శివరామిరెడ్డిలు రేసులో ఉన్నట్లు తెలుస్తోంది. మరి పదవి ఎవరికి వరిస్తుందో చూడాలి. అదేవిధంగా నందికొట్కూరు మార్కెట్‌యార్డు ఛైర్మన్ పదవిపై కూడా మిడుతూరు, జూపాడుబంగ్లా మండల నాయకులు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తుంది. మరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పెద్దలు ఎవరిని నిర్ణయిస్తారో చూడాలి. మరి మిడుతూరు మండలంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్‌గా చెలామణి అవుతున్న కాతా రమేష్‌రెడ్డి అందరినీ కలుపుకొని కింది స్థాయిలో ఉన్న టీడీపీ పార్టీ మెజార్టీని, అందరి కృషితో మెజార్టీ పెరిగే స్థాయికి తీసుకొచ్చారు. మరి ఇన్ని సంవత్సరాలుగా టీడీపీ పార్టీని అంటిపెట్టుకొని ఉంటూ నిరంతరం పార్టీ కోసం ప్రతిఒక్కరికి అందుబాటులో ఉంటూ ముందుకు సాగుతున్న కాతా రమేష్‌రెడ్డికి ఏ పదవి వరించబోతుంది. ఎందుకంటే దివంగత నేత కాతా అంకిరెడ్డి ఉమ్మడి కర్నూలు జిల్లా డీసీసీ ఛైర్మన్ పదవి వన్నె తెచ్చే పరిపాలన చేశాడు. మరి అతని వారసుడు కాతా రమేష్‌రెడ్డికి ఆ స్థాయి పదవి లభిస్తుందనే చర్చలు జరుగుతున్నాయి. ఇప్పుడు నంద్యాల జిల్లా కావడం వల్ల ఈ జిల్లాకు ప్రత్యేకంగా డీసీస ఛైర్మన్ పదవి ఏర్పాటు అయితే ఆ పదవి రమేష్‌రెడ్డికి దక్కే అవకాశం లేకపోలేదని పలువురు చర్చించుకుంటున్నారు. అంతకంటే ముఖ్యంగా నంద్యాల జిల్లాలోని నియోజకవర్గ ఎమ్మెల్యేలుగా గెలుపొందిన వారంతా కాతా కుటుంబానికి అత్యంత సన్నిహితులే. కనుక ఆ పదవి వరించే అవకాశం ఉందనే చర్చ జరుగుతుంది. మరి ఈ విషయంపై నంద్యాల టీడీపీ పార్లమెంట్ ఇన్‌చార్జి మాండ్ర శివానందరెడ్డి, నందికొట్కూరు టీడీపీ ఇన్‌చార్జి గౌరు వెంకటరెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డిలు ఎలా స్పందించి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాలి.

## నియోజకవర్గ అభివృద్ధి..టిడిపితోనే సాధ్యం..!

**(మొదటి పేజీ తరువాయి ) :** పెట్టుకుంటే ప్రమాణ స్వీకారం ముగిసిన తర్వాత మళ్లీ సిఎం రిలీఫ్ ఫండ్ క్రింద ఆర్థిక సహాయం అందించేందుకు టిడిపి ప్రభుత్వం ముందుకు వెళ్తుందని వివరించారు. ప్రజా సమస్యలపై అలుపెరగని నాయకుడుగా అందుబాటులో ఉండి నియోజకవర్గ అభివృద్ధి చేస్తూ అధికారులు, నాయకులు, కార్యకర్తలు అవినీతి అక్రమాలకు పాల్పడితే తాట తీయడం ఖాయమని ఘాట్‌గా హెచ్చరించారు. అన్ని సామాజిక వర్గాల ప్రజలకు ప్రాధాన్యత అందిస్తూ టిడిపి ప్రభుత్వం అభివృద్ధి పథకంలో ముందుకు వెళ్లే విదంగా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసుకుంటూ ముందుకు వెళ్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో జనసేన, టిడిపి, బిజెపి నాయకులు పట్టణ అధ్యక్షులు వేణుగోపాల్, పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దులాపురం బాష, మండల అధ్యక్షులు శివప్రసాద్‌రెడ్డి, ఎమార్పీఎస్ నాయకులు చిలుక రాబిన్‌సన్‌రాజు, జిల్లా నాయకులు బాషపోగు దరగయ్య, మాలమహానాడు రాష్ట్ర నాయకులు మల్లే ఏలిషా, కమిటి అధ్యక్షులు పెరుమళ్ల చింతలయ్య, టిడిపి యువ నాయకులు సతీష్‌బాబు, మహనంది ఎంపిపి, మైనార్టీ నాయకులు, పోలీసు సిబ్బంది, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మతిస్థిమితంలేని వ్యక్తికి తమ సొంత నిధులతో పింఛన్ అందజేత



- బీసీ ఇందిరారెడ్డి

**బనగానపల్లెరూరల్ ,జూన్ 9, ప్రభాతవార్త:** మతిస్థిమితం సరిగాలేని వ్యక్తికి బనగానపల్లె ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి సతీమణి, రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ ఛైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి శాశ్వత పింఛన్ మంజూరుచేసి అందిస్తున్నారు. వివరాల్లోకి వెళితే 2024 సార్వత్రిక ఎన్నికలకు ముందు ఎన్నికల ప్రచారంలో భాగంగా బీసీ ఇందిరారెడ్డి మండలంలోని చెరువుపల్లె గ్రామానికి బాబు ష్యూరిటీ కార్యక్రమానికి హాజరుకావడం జరిగింది. ఈ తరుణంలో ఆమె గ్రామంలోని ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రజల కష్టసుఖాలను అడిగి తెలుసుకుని తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే సూపర్‌సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తున్న సమయంలో అదే గ్రామానికి చెందిన చాకలి పుల్లమ్మ కుమారుడు సుబ్బరాయుడు అనే వ్యక్తి మతిస్థిమితం సరిగాలేక బాధపడుతున్నాడు. ఈ విషయాన్ని స్థానికులు బీసీ ఇందిరారెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించిన బీసీ ఇందిరారెడ్డి సుబ్బరాయుడికి ప్రతి నెల రూ.3వేలు శాశ్వత పింఛన్ తమ సొంత నిధులతో అందజేస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఆదివారం నాడు పట్టణంలోని స్థానిక తేదేపా కార్యాలయం నందు సుబ్బరాయుడు తల్లి చాకలి పుల్లమ్మకు బీసీ ఇందిరారెడ్డి రూ.3వేలు పింఛన్‌ను అందజేశారు. పింఛన్ అందజేసినందుకు చాకలి పుల్లమ్మ హర్షం వ్యక్తం చేసి బీసీ కుటుంబానికి రుణపడి ఉంటామని ఆమె తెలిపారు.

## ఓర్వకల్ బస్సు సర్వీస్ డ్రైవర్, కండక్టర్‌లపై దాడి.... గాయాలు

**మిడుతూరు, జూన్09, ప్రభాతవార్త;** మండలంలోని చింతలపల్లి గ్రామ సమీపంలో రహదారిపై వస్తున్న బస్సును గుర్తు తెలియని వ్యక్తులు ఆపి డ్రైవర్ ముర్తుజావలి, కండక్టర్ శేషయ్యలపై దాడి చేసి గాయపరిచారు. నందికొట్కూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఓర్వకల్ నుంచి తిరిగొస్తుండగా చింతలపల్లి రహదారిపై ముగ్గురు వ్యక్తులు బస్సును ఆపి విచక్షణారహితంగా తమపై దాడి చేశారని, బస్సు అద్దాలను పగలగొట్టారని కండక్టర్, డ్రైవర్ తెలిపారు. వారు ఎందుకు దాడి చేస్తున్నారో కూడా తమకు అర్థంకావడం లేదని, మద్యం సేవించి తమపై దాడులు చేయగా భయాందోళనకు గురై మిడుతూరులోని కండక్టర్ జయన్నకు నందికొట్కూరులోని మరొక వ్యక్తికి భయంతో ఈ సంఘటనపై సమాచారం ఇచ్చామన్నారు. ఆ సమయంలో కూడా వారు తమపై దాడి చేస్తూనే ఉన్నారని వారు వాపోయారు. వెంటనే స్పందించిన ఏఎస్ఐ సుబ్బయ్య సంఘటనా స్థలానికి చేరుకోగా, పోలీసులను చూసి గుర్తు తెలియని వ్యక్తులు పరారయ్యారు. అయితే పారిపోయిన వ్యక్తులు ద్విచక్ర వాహనాన్ని అక్కడే వదిలి వెళ్లారు. వాహనం ప్రస్తుతం పోలీసుల అదుపులో ఉంది. డ్రైవర్, కండక్టర్‌లకు మిడుతూరులోని వైద్యశాలలో చికిత్స చేయించారు. ఈ సంఘటనపై పోలీసులు విచారిస్తున్నారు.



## ప్రధాని మోడీకి శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నాయకులు

**కర్నూలు రూరల్,జూన్ 9,ప్రభాతవార్త :** ముచ్చటగా మూడోసారి ప్రధానిగా ప్రమాణస్వీకారం చేస్తున్న నరేంద్రమోడీకి శుభాకాంక్షలు తెలిపారు. కోడుమూరు నియోజకవర్గ కర్నూలు రూరల్ మండల పసుపుల గ్రామంలో బిజెపి మాజీ కన్వినర్ సద్దల మధుకిషోర్ ఆద్వర్యంలో బనగానపల్లె నియోజకవర్గ కన్వినర్ బివి సుబ్బారెడ్డి బిజెపి జెండాను ఆవిష్కరించారు. అనంతరం కర్నూలు తాలుక పోలీస్ సిబ్బందికి,ఎన్‌డిఏ కోడుమూరు ఎమ్మెల్యే అభ్యర్థికి, బిజెపి కార్యకర్తలు,గ్రామ ప్రజలకు మిఠాయిలు పంచి వారి నోరు తీపి చేశారు. దేశ అభివృద్ధి నరేంద్రమోడీ తోనే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శేఖర్,మద్దయ్య, రామచంద్రుడు, మనోహర్,శేఖర్,ఏమలేష్,శివ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీశైల మల్లన్న సన్నిదికి పోటేత్తిన భక్తజనం



**శ్రీశైలంప్రాజేక్టు, జూన్09, ప్రభాతవార్త**

అష్టదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైల మహపుణ్యక్షేత్రంలో ఆదివారంనాడు భక్తుల రద్దితో క్యూలైన్లన్ని కిక్కిరిసిపోయాయి. భక్తులతో శ్రీగిరి క్షేత్రమంత జనసంధోహంతో నిండుకుంది. వేసవికాలం సెలవులు ముగింపు వస్తున్న క్రమంలో భక్తులు పెద్ద సంఖ్యాలో శ్రీశైలంకు తరలివచ్చారు. ఈక్రమంలోనే శ్రీశైలం రహదారులన్ని వాహనాలతో కిక్కిరిసిపోయాయి. అదే విధంగా శ్రీశైలంకు చేరుకున్న భక్తులు ఎంతో భక్తి శ్రద్దలతో ముందుగా తమ మ్రొక్కులను తీర్చుకునేందుకు పాతళగంగలో పుణ్యస్నానాలు అచరించి తలనీలాలు సమర్పిస్తూ తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనం కోరకు క్యూలైన్ల వద్దకు చేరుకుంటున్నారు. కాగా మల్లన్న దర్శనబాగ్యం కొరకు భక్తుల సంఖ్యా పెరగడంతో ఆలయంలోని క్యూలైన్లన్ని నిండిపోయాయి. ఈక్రమంలోనే దర్శనబాగ్యం కోరకు వచ్చిన భక్తులకు దేవస్థానం అదికారులు ఎటువంటి ఇబ్బందులు తలేత్తకుండా ఏర్పాట్లను చేసారు. అదే విధంగా భక్తుల ఏర్పాట్లపై దేవస్థానం కార్యనిర్వహణాదికారి డి.పెద్దిరాజు అదికారుల నుండి ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరుగుతుంది. కాగా భక్తుల రద్దితో పురవీదులన్ని సందడి చెస్తున్నాయి.

## ఘనంగా ఎస్‌టియు ఆవిర్బావ దినోత్సవ వేడుకలు



**ఆదోని, జూన్ 9, ప్రభాతవార్త**

ఎస్‌టియు ఆదోని రీజియన్ నాయకుల ఆద్వర్యంలో ఎస్‌టియు 78వ ఆవిర్బావ దినోత్సవ వేడుకలు ఆదివారం స్థానిక మున్సిపల్ ఉన్నత పాఠశాలలో జిల్లా నాయకులు పి నాగేంద్రప్ప అధ్యక్షతన ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎస్‌టియు రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి హెచ్ తిమ్మన్న,రాష్ట్ర సహాధ్యక్షులు సి నాగరాజు,రాష్ట్ర ఉపాధ్యక్షులు బి వెంకటేశ్వర్లు,జిల్లా నాయకులు వి రమేష్‌నాయుడులు హాజరై ఎస్‌టియు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ 1947 జూన్9న ఉమ్మడి ఏపిలోని ఉపాధ్యాయులందరి వాణిగా ఎస్‌టియు ఆవిర్భవించిందన్నారు. ఉపాధ్యాయ ఉద్యమ ప్రస్థానంలో 77సంవత్సరాలు జయప్రదంగా పూర్తి చేసుకుని సగర్వంగా.. సగౌరవంగా..గళమెత్తి..శిరమెత్తి సాగుతూ.. 78వ వసంతంలోకి అడుగిడుతున్న సంఘం ఎస్‌టియు అని ఉపాధ్యాయుల ప్రయోజనాలను,ప్రభుత్వ విద్యను పరిరక్షిస్తూ సమస్యల సాధనలో తొలి పిఆర్‌సి నుండి అకుంటిత దీక్షతో అప్రెంటీస్ వెట్టిచాకిరి నుండి విముక్తి పొందించిన సంఘం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు నాయకులు లోక్యనాయక్,వీరచంద్ర యాదవ్,రవి,భీమరాజ్, శ్రీనివాసులు, తిమ్మప్ప,అయ్యప్ప,హనుమన్న,నారాయణ,జ్యోతి మూర్తి,ప్రసాద్,ఉరుకుందప్ప, రాముడు,శ్రీనివాసులు ,కాశీ విశ్వనాథ్,జంబులయ్య,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జెఈఈ అడ్వాన్స్-2024 ఫలితాల్లో చరిత్ర సృష్టించిన కర్నూలు ఎస్‌ఆర్ జూనియర్ కళాశాల

**కర్నూలు విద్య, జూన్ 9, ప్రభాతవార్తః** ఎన్‌టిఏ విడుదల చేసిన 2024 ఫలితాలలో ఎస్‌ఆర్ విద్యాసంస్థల విద్యార్థులు చరిత్ర సృష్టించారు. కర్నూలు జిల్లాలో రెసిడెన్షియల్ కళాశాల నుండి అద్భుత ఫలితాలను సాధించి రికార్డు సృష్టించారని ఎస్‌ఆర్ విద్యాసంస్థల జోనల్ ఇంచార్జ్ టి రఘువీర్ అన్నారు. జెఈఈ అడ్వాన్స్-2024 వివిధ కేటగిరిలలో పి రాకేష్‌కుమార్ 36వ ర్యాంకు, వడ్డే వచన్‌రెడ్డి 127, ఎం మల్లు నాయక్ 1186,ఎస్‌బద్రీనాథ్‌రెడ్డి 3639, వై మినిత్‌కుమార్ 5086, ఎం చరణ్‌తేజ్ 5988 ర్యాంకులు సాధించి ప్రతిభ చాటారు. ఈ విజయానికి కృషిచేసిన ప్రిన్సిపాల్స్‌కు, లెక్షరర్‌లకు, బోధనేతర సిబ్బందిని టీ రఘువీర్ అభినందించారు. సాధారణ గ్రామీణ స్థాయి విద్యార్థులతో జెఈఈ అడ్వాన్స్-2024లో టాప్ ర్యాంకులు సాధించిన తల్లిదండ్రులకు, గురువులకు, విద్యాసంస్థలకు పేరు ప్రతిష్టలు తెచ్చిపెట్టిన విద్యార్థులను టి రఘువీర్ అభినందించారు. ఎస్‌ఆర్ విద్యాసంస్థల అధినేత వరదారెడ్డికి, డైరెక్టరు సంతోష్‌రెడ్డికి సిఈఓ సురేందర్‌రెడ్డి, జిఎం రాజేంద్ర ప్రసాద్‌కు జోనల్ ఇంచార్జ్ టి రఘువీర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈసంవత్సరం విడుదలైన అన్ని జాతీయ మరియు రాష్ట్రస్థాయి పరీక్ష ఫలితాల్లో కర్నూలు ఎస్‌ఆర్ కళాశాలయే నంబర్ 1 అని మరోసారి నిరూపించడం జరిగింది.

## ఘనంగా యస్‌టియు అవిర్భావ దినోత్సవ వేడుకలు



**కోవెలకుంట్ల, జూన్ 9,ప్రభాతవార్త**

కోవెలకుంట్ల పట్టణంలో యస్‌టియు 78 అవిర్బావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక యస్‌టియు కార్యాలయంలో 78వ అవిర్బావ దినోత్సవ వేడుకలు నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశ్వరరెడ్డి అద్యక్షన నిర్వహించారు. ఈకర్యాక్రమంలో రాష్ట్రఅదనపు కార్యదర్శి జివియస్ ప్రసాదరెడ్డి వెంకటరామిరెడ్డితు మాట్లాడుతూ యస్‌టియుయూనియన్ క్రమశిక్షణనకు పట్టుదలకు మారుపేరన్నారు. ఈ కార్యక్రవంలో ఉపాద్యాయ ఉద్యమ నాయకులు మగ్గూం,మొయిదీన్ వీనా, రాఘవాచారి, పిరామమూర్తి, తా ్యగాల పలితమే నేడు మనందరము అనేక సౌలబ్యాలను యపొందుచున్నామన్నారు.

## టిడిపి మండల కన్వీనర్‌కు ఘన సన్మానం



**బేతంచెర్ల, జూన్ 9, ప్రభాతవార్తః** డోన్ నియోజకవర్గంలో ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేసిన కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి గెలుపులో మండలంలో అధిక ఓట్ల మెజార్టీని సాధించడంలోకీలక పాత్ర వహించిన టిడిపి మండల కన్వీనర్ ఉన్నం యల్లా నాగయ్య, యూత్ కనీ ్వనర్ రవీ ంద్రనాయక్‌ను ఆదివారం ఆ పార్టీ శ్రేణులు ఘనంగా సత్కరించాయి. నియోజకవర్గంలోని డోన్, ప్యాపిలి మండలాల కన్నా బేతంచెర్ల మండలం అత్యధిక ఓట్ల మెజార్టీ సాధించడం జరిగిందన్నారు. ఈసందర్భంగా యల్లా నాగయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరి కృషి వల్లే పార్టీకి మెజార్టీ లభించిందన్నారు. నాయకులు, కార్యకర్తలు చేసిన కృషి ఫలితమే ఈ మెజార్టీ అని ఏ ఒక్కరితో ఇది సాధించడం సాధ్యం కాదన్నారు. మెజార్టీ కోసం పనిచేసిన ప్రతిఒక్కరికి ఆయన కృజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో మాదవ్, విజయ్ నాయక్, రాంచరణ్ తదితరులున్నారు.

## శ్రీగిరిలో వైభవంగా పల్లకీ సేవ



**శ్రీశైలంప్రాజెక్టు, జూన్9, ప్రభాతవార్త**

లోక కల్యాణం కోస ం దేవస్థానం ఆదివారంనాడు రాత్రి శ్రీస్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహించడం జరిగింది. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం,పౌర్ణమి మరియు మూల నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా(సర్కారి సేవగా)జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతి పూజ జరిపించబడింది. అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి.

## శ్రీగిరిలో సాంస్కృతిక కార్యక్రమాలు



**శ్రీశైలంప్రాజెక్టు, జూన్09, ప్రభాతవార్త**

శ్రీశైలం దేవస్థానం నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా(నిత్య కళారాధన కార్యక్రమంలో బాగంగా)ఆదివారంనాడు శ్రీవాము కూచిపూడి నృత్యాలయము,రాజమండ్రి వారిచే స ంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. కాగా ఆలయ దక్షిణ మాడవీదిలోని నిత్యకళారాధన వేదిక వద్ద సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్యప్రదర్శన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ క్యాక్రమంలో మహగణపతిం,శివపూజ,ఓంకారనాధం,బిల్వాష్టకం,శివాష్టకం,తదితర గీతాలకు సోత్రాలకు,అష్టకాలకు అంజన అంజన,లావణ్య,కుసుమ,రజని,వైష్ణవి,అలేఖ్యా,అష్టాకాలకు తదితరులు నృత్య ప్రదర్శన చేసారు. ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజు సంప్రదాయ నృత్యం,వాయిద్య సంగీతం,భక్తి రంజిని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్ని పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాదన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

## దేవరగట్టు మాలమల్లేశ్వరుడికి ప్రత్యేక పూజలు

**హొళగుంద, జూన్ 9,ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన దేవరగట్టు మాలమల్లేశ్వర స్వామికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి వారికి తమ మొక్కులు చెల్లించుకు న్నారు. అర్చకులు పంపన్నస్వామి, మహేష్ స్వామిలు స్వామి వారికి కుంకుమార్చన,ఆకుపూజ, మహామంగళా రతి తదితర పూజలు చేశారు. కొంతమంది భక్తులు ప్రతి మెట్టుకు కుంకుమ బండారు అంటిస్తూ గిరిపైకి ఎక్కారు. ఆలయ కమిటీ ఆద్వర్యంలో విచ్చేసిన భక్తులకు అన్నదాన వసతి కల్పించారు. భక్తులతో దేవరగట్టు ప్రాంగణం కిటకిటలాడింది.



# ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి

**- ఘనంగా ఎస్టీయు 78వ అవిర్భావ దినోత్సవ వేడుకలు**




**కర్నూలు విద్య, జూన్ 9, ప్రభాతవార్త:** ఉపాధ్యాయ సమస్యలపై ఎస్టీయు నిరంతరం పోరాటం చేస్తుందని ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఎస్ గోకారి, జిల్లా ప్రధాన కార్యదర్శి టికె జనార్థన్, రాష్ట్ర ఆర్థిక కమిటీ సభ్యులు సుంకన్నలు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక సలాం ఖాన్ ఎస్టీయు భవన్ నందు జిల్లాశాఖ అధ్వర్యంలో 78వ ఎస్టీయు అవిర్భవ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి టికె జనార్థన్, రాష్ట్ర ఆర్థిక కమిటీ సభ్యులు సుంకన్న, రాష్ట్ర పూర్వపు కార్యదర్శి షఫీ, సిటి యూనిట్ రాముడులు పాల్గొని మాట్లాడుతూ ఎస్టీయు హైదరాబాద్ సంస్థానంలో ఉపాధ్యాయుల కడగండ్లను గూర్చి ఫయామ్ అనే దినపత్రికలో ఎత్తిచూపుతూ బానిస సంకెళ్ళను బద్దలు కొట్టాలని ఉపాధ్యాయులకు ఫయం సంపాదకులు ఖాజీ అబ్దుల్ గఫార్ పిలుపునిచ్చిన నేపథ్యంలో 17-05-1946న మద్గుం ఇంట్లో ఉపాధ్యాయులు సమావేశమై హైదరాబాద్ స్టేట్ టీచర్స్ యూనియన్ ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ఉద్యమ నాయకులు వీణా విజయ రామ రాజు, విపి రామాచారి, పి రామమూర్తిలు నిజాయితీ నిబద్దతతో క్రమశిక్షణతో వారి జీవితాలను త్యాగం చేస్తు రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం పురోభివృద్ధికి పాటుపడ్డారని వారి త్యాగాల ఫలితమే నేడు మనం అనేక సౌలభ్యాలను పొందుచున్నామని వీటన్నింటిని ముందు తరాలవారికి అందజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. పే రివిజన్ కమిషన్ ఏర్పాటు, అప్రెంటిస్‌షిఫ్ రద్దు వంటి ఎన్నో సౌలభ్యాలు ఎస్టీయు పోరాటల ఫలితమే అన్నారు. ఎస్టీయు 78వ అవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాయలసీమ యూనివర్శిటి దగ్గర పసుపుల రోడ్డులో గల అమ్మ అంధుల పాఠశాలలో ఉన్నటువంటి ఇంటర్, డిగ్రీ, పిజి, బీఈడి చదువుతున్న విద్యార్థులకు 25 కేజిల సోనమసూరి బియ్యం, 3 కేజిల కందిపప్పు, 3 కేజిల నూనె, పసుపు, కారం, 3 కేజిల వంకాయలు, ఉల్లిగడ్డ, టమాటలు, అరటి పండ్లతో పాటు వారి ఖర్చుల నిమిత్తం రూ.2 వేలు నగదును వారికి అందజేశారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు మహమ్మద్ షఫీ, శేఖర్, సుధీర్, పాలయ్య, రాముడు, సురేష్, గోవిందనాయక్, గోవింద్, మిన్నెల, హనుమంతరెడ్డి, దేవదాసు, మాదన్న, మల్లిఖార్జున, నాగరాజు, బాలకృష్ణ, మూర్తిజావలి, శ్రీదర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బొగ్గుల దస్తగిరికి మంత్రి పదవి ఇవ్వాలి

**- ఎస్‌సి సెల్ జిల్లా కార్యదర్శి బొగ్గుల నరసన్న**



**పెద్దకడుబూరు, జూన్ 9, ప్రభాతవార్త :** జిల్లాలోనే అత్యధిక మెజార్టీతో గెలిచిన కోడుమూరు టిడిపి ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరికి మంత్రి పదవి ఇవ్వాలని ఎస్‌సి సెల్ జిల్లా కార్యదర్శి బొగ్గుల నరసన్న అన్నారు. ఆదివారం ఆయన కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా పెద్దకడుబూరులో విలేకర్లతో మాట్లాడుతూ విద్యావంతుడైన బొగ్గుల దస్తగిరి ఎన్నికల్లో మొదటిసారి కోడుమూరులో పోటీ చేసి 40ఏళ్ల కంచుకోటను బద్దలు కొట్టారన్నారు. ఆయనకు మంత్రి పదవి ఇస్తే ఎస్‌సి సామాజిక వర్గానికి గౌరవం పెరుగుతుందన్నారు. అలాగే నియోజకవర్గ అభివృద్ధితో పాటు జిల్లా అభివృద్ధికి కృషి చేస్తారన్నారు. కోడుమూరు నియోజకవర్గ అభివృద్ధి బొగ్గుల దస్తగిరితోనే సాధ్యమవుతుందన్నారు. విద్యావంతుడైన ఎస్‌సి సామాజిక వర్గానికి చెందిన బొగ్గుల దస్తగిరికి ఎమ్మెల్యే సీటు ఇచ్చి అసెంబ్లీకి పంపిన టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.

## సీజినల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి



**నందికొట్కూరు, జూన్ 2, ప్రభాతవార్త:** వర్షాలు ప్రారంభం కావడంతో సీజినల్ వా ్యధులు వచ్చే అవకాశాలు ఉండడం వలన వైద్య సిబ్బంది ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నందికొట్కూరు కమ్యూనిటీ హెల్స్ సెంటర్ సూపరిండెంట్ డాక్టర్. రాంబాబు తెలిపారు. భారీ వర్షాలు కురియడం వలన నీరు నిల్వ చేరి కలుషితం అయ్యే అవకాశాలు ఉన్నాయని, అలాగే దోమల బారిన పడకుండా జా గ్రత్తలు తీసుకోవాలని, వాటి వలన మలేరియా, డెంగ్యూ జ్వరం, మెదడు వాపు వ్యాధి, విషజ్వరాలు వస్తాయని ఆయన తెలిపారు. చిన్నపాటి అనారోగా ్యనికి గురైన వెంటనే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులను సంప్రధించాలన్నారు.

## సమాచార హక్కు చట్టంపై అవగాహన అవసరం




**కర్నూలు విద్య, జూన్ 9, ప్రభాతవార్త:** జిల్లాస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు న్యాయం కోసం ప్రశ్నించాలంటే సమాచార హక్కు చట్టంపై అవగాహన అవసరమని సమాచార హక్కు చట్టం న్యాయ పోరాట సమన్వయ కమిటీ జిల్లా అధ్యక్షులు మంజునాథ్ తెలిపారు. ఆదివారం నగరంలోని 46వ వార్డు నరసింహారెడ్డి నగర్‌లో ప్రైమ్ హోటల్‌లో జిల్లా మండల కార్యవర్గ సమావేశం జరిగింది. అనంతరం నూతన కమిటీలో చేరిన కార్యకర్తలకు సర్టిఫికెట్లు, గుర్తింపు కార్డులు అందజేశారు. ఈసందర్భంగా కమిటీ జిల్లా అధ్యక్షులు మంజునాథ్ మాట్లాడుతూ 2005 సమాచార హక్కు చట్టం వచ్చినా ప్రజల్లోకి సమాచార హక్కు చట్టం ఉపయోగాలు చేరలేదని మావంతుగా స్వచ్ఛదంగా కార్యక్రమం ఏర్పాటుచేసి చట్టం ఉపయోగాలు తెలియజేశామన్నారు. ప్రతిభారతీయుడు సమాచారహక్కు చటా ్టన్ని వినియోగించుకొని ఆ చట్టాన్ని ముందుకు తీసుకెళ్లె బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. సమాజంలో అవినీతి ఎక్కువైపోయిందని ప్రజలకు సత్వర న్యాయం అందడం లేదని సమాచార హక్కు చట్టాన్ని ఉపయోగించుకున్నట్లయితే న్యాయం జరుగుతుందన్నారు. సమాచార హక్కు చట్టంతో ప్రశ్నించడం, న్యాయం కోసం పోరాడేందుకు కవచంలా సమాచార హక్కు చట్టం ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో 2005 సమాచార హక్కు చట్టం జాతీయ సెక్రెటరీ కిరణ్‌కుమార్, జాతీయ అధ్యక్షురాలు సుమా వలి, సమాచార హక్కు చట్టం పరిరక్షణ సమితి కార్యదర్శి జయన్నలు పాల్గొన్నారు.

## డోన్ ఎమ్మెల్యేగా గెలుపుపై ముస్లీంల సంబరాలు

**ప్యాపిలి జూన్9ప్రభాతవార్త:** డోన్ నియోజకవర్గం నుండి టిడిపి తరుపున పోటి చేసిన కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి విజయం సాధించడంతో ముస్లీం మైనార్టీలు ఆదివారం ప్యాపిలి పట్టణంలోసంబరాలు చేసుకున్నారు. పా ్యపిలి జామియా మసీదు కమిటి అద్వర్యంలో నంద్యాల జిల్లా ముస్లీం మైనార్టీ అధ్యక్షులు ఖాజాపీర్‌ను ముసీ ్లంలు ఘనంగా సన్మానినంచారు. ఈ సందర్బంగా ఆయన మాటా ్లడుతూ కోట్ల గెలుపు కోసం ముస్లీం మైనార్టీలు కృషి చేశారని తెలిపారు. ముస్లీంలకు ఎటువంటి సమస్యలు వచ్చినా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ముస్లీం సంక్షేమం కోసం నూతన ప్రభుత్వం పని చేయాలని కోరారు. ముస్లీంలను నిర్లక్ష్యం చేసే ప్రభుత్వాలకు పతనం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులలు ఎస్‌కె.వలి, మస్తాన్‌ఖాన్,, మహబూబ్‌బాష, హజ్మత్‌బాష, హసన్, షేక్షావలి, షేగుబాష తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ఎస్‌టియు కృషి

**- ఎస్‌టియు రాష్ట్ర నాయకులు బంటనహాల్ నాగరాజు**




**ఆలూరు, జూన్ 9, ప్రభాతవార్త**

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్‌టియు) పార్టీ ఎనలేని కృషి చేసిందని ఎస్‌టియు రాష్ట్ర నాయకులు బంటనహాల్ నాగరాజు అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎంఆర్‌సి భవనం నందు ఎస్‌టియు 78వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎస్‌టియు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఆవిర్భవించి 77వసంతాలు పూర్తయ్యి 78వ వసంతంలోకి అడుగిడుతున్న సందర్భంగా ఆనాటి త్యాగదనులు అయిన కామ్రేడ్స్ మక్దుమ్ మోయిద్దీన్, వీణ విజయ రామరాజు, విపి రాఘవచారి, గంతులూరి సత్యనారాయణ రాజు, శ్యాంసుందర్‌రావు, పెర్న శ్రీరామమూర్తి మహానీయులను స్మరిస్తూ ఎర్రని ఎస్‌టియు జెండాను ఎగురవేశామన్నారు. స్వాతంత్ర్యానికి పూర్వం ఏర్పడిన ఏకైక సంఘం మన ఎస్‌టియు సంఘం అన్నారు. అలాగే సంఘం కృషి చేసి ప్రాణాలర్పించిన ఎందరో మహానుభావులను స్మరించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు నాయకులు తిమ్మప్ప, ఆనందరావు, రవిశంకర్, ఉరుకుందప్ప, సుధాకర్, రమణయ్య, రామకృష్ణారెడ్డి, రామకృష్ణ, కాలప్ప, ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

## రామోజీరావు మరణం చాలా భాదాకరం

**- మాల మహానాడు జిల్లా అధ్యక్షులు మహానంది**



**ఆస్పరి, జూన్ 9, ప్రభాతవార్త**

ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు మరణం చాలా భాదాకరమని మాలమహానాడు సంఘం జిల్లా అధ్యక్షుడు జి మహానంది అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన ఆస్పరిలో స్థానిక సుద్దబావి ఏరియాలో మాలమహానాడు సంఘం ఆద్వర్యంలో సంతాప సభను ఏర్పాటు చేసి రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తెలుగుజాతికి ఒక వెలుగు దివిటిలాగా నిరంకుశ పాలకులపై ఈనాడు పత్రిక, ఈటివి ద్వారా ప్రజలను చైతన్య పరిచారన్నారు. రామోజీరావు కష్టాన్ని నమ్ముకుని సుదీర్ఘ కాలంగా అనుబంధం వాటిపై వ్యతిరేక ఉద్యమాలకు నాయకత్వం వహించి రామోజీరావు ప్రజలకు దిశానిర్దేశం చేశారన్నారు. రామోజీరావు ప్రత్యక్షంగా 25వేలమంది, పరోక్షంగా లక్షలాది మంది ప్రజలకు జీవనోపాధి కల్పిస్తూ మహాసంస్థను ఈటివి, ఈనాడు, రైతువాణి, అన్నదాత తదితర వాటిని ఏర్పాటు చేసి జీవితం ఈనాటి యువతకు, రైతులకు ఆదర్శంగా నిలిచారన్నారు. తెలుగుజాతి ఉన్నంతవరకు రామోజీరావు పేరు చిరస్థాయిగా నిలిచిఓతుందని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో దినేష్, శివకృష్ణ, రంజిత్, అజయ్, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్ధుల సమ్మేళనం

**: పాత అనుభూతులను నెమరు వేసుకున్న స్నేహితులు**



**ప్యాపిలి జూన్9 ప్రభాతవార్త :** ప్యాపిలిలోని జడ్పి బాలుర ఉన్నతపాఠశాలలో 1978-1979 సంవత్సరంలో పదవతరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం సమ్మేళనాన్ని నిర ్వహించారు. నాలుగున్నర దశాబ్దాల తరువాత విద్యను అభ్యసించిన పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకున్న పూర్వ విద్యారులు తమ చిన ్ననాటి జ్ఞపకాలను నేమరు వేసుకుని ఆనందాన్ని పంచుకున్నారు. పాఠశాలలో గతంలో చేసిన అల్లరి, చిలిపి పనులను పరస్పరం బాల్యస్నేహితులతో పంచుకున్నారు. అనంతరం జడ్పి బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పలితాలలో 564 మార్కులు సాధించి మొదటి స్ధానంలో నిలిచినన రియాశ్రీ, 562 మార్కులు సాధించి ద్వీతీయ స్ధానంలో నిలిచిన అఖిలకు, జడ్పి బాలుర పాఠశాలలో 533 మారు ్కలతో మొదటి స్ధానదంలో నిలిచిన లిఖిత్‌కు, ద్వితీయ స్ధానంలో నిలిచిన చంద్రకాంత్ ఆచారికి ప్రోత్సహక బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఖాజా హుసేన్, చిన్ని నాగరాజు, మహమ్మద్, ఎన్.శ్రీనివాసులు, ప్రభాకర్, జివి.రమణ తదతరులు పాల్గోన్నారు.

## అక్షర యోధుడుకి టిడిపి నాయకులు నివాళులు



**ఆస్పరి, జూన్ 9, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన ఆస్పరిలో ఆలూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ బి వీరభద్రగౌడ్ ఆదేశాల మేరకు టిడిపి నాయకులు ఆద్వర్యంలో రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి, కొవ్వొత్తులు వెలిగించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు సతీష్ కుమార్, మహేష్, ఫోటో వీరేష్, మారేష్ మాట్లాడుతూ తెలుగు వెలుగు, అక్షర యోధుని అంతిమ సంస్కార కార్యక్రమంలో చాలామంది ముఖ్యనేతలు పాల్గొన్నారన్నారు. తెలుగువారి ఆత్మబంధువు రామోజీరావు కడసారి హృదయ భాదతో నిండిపోయిందన్నారు. ఈనాడు ఆయన మద్య లేకపోయినా ఆ మహానీయుడు ఇచ్చిన స్పూర్తి మార్గదర్శిగా మనల్ని ముందుకు నడిపిస్తుందన్నారు. ఉషాకిరణాల్లాంటి ఆయన కీర్తి అనునిత్యం అజరామరమై వెలుగొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు యాటకల్ వీరభద్ర, ఈశ్వర్, ఉసేని, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రైతులను పట్టించుకోని వ్యవసాయ అధికారులు



**మిడుతూరు, జూన్09, ప్రభాతవార్త;** ఖరీఫ్ సీజన్ మొదలై వర్షాలు ఆశాజనకంగా పడుతున్నా రైతులకు అందించాల్సిన విత్తనాల పంపిణీ పట్ల వ్యవసాయ అధికారులు పట్టించుకోక నిర్లక్ష్యం వహిస్తున్నారని ఏపీ రైతుసంఘం జిల్లా నాయకులు పిక్కిలి వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక చౌడేశ్వరి దేవాలయంలో నాగశేషులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు కావాల్సిన విత్తనాలు వెంటనే పంపిణీ చేయాలన్నారు. ముఖ్యంగా రైతులకు అవసరమయ్యే మొక్కజొన్న, పత్తి, మినుము, ఉల్లి, మిరప, వేరుశనగ విత్తనాలు పంపిణీ చేయకుండా అవసరం లేని విత్తనాలను పంపిణీ చేస్తున్నారన్నారు. గత సంవత్సరం నకిలీ విత్తనాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని, కనుక ఈ యేడాది 90 శాతం సబ్సిడీ కింద విత్తనాలు పంపిణీ చేయాలన్నారు. వ్యవసాయ అధికారులు రైతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ప్రభుత్వ వ్యవసాయ కార్యాలయాలను ముట్టడిస్తామని వెంకటేశ్వర్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు చిన్ననాగన్న, కాటెపోగు సోమన్న, తిరుపాలు, మద్దిలేటి, శ్రీనివాసులు, యేసేపు తదితరులు పాల్గొన్నారు.

## నీట్ ఫలితాలపై సమగ్ర విచారణ జరిపించాలి

**- ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షులు, కార్యదర్శులు**



**కర్నూలు విద్య, జూన్ 9, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా ప్రభుత్వం మెడికల్ కళాశాలల్లో చదవడానికి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టిఏ) నిర్వహించిన నీట్ పరీక్షల ఫలితాలపై సమగ్ర విచారణ జరిపించాలని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డి సోమన్న, ఎస్ షాబిర్ బాషలు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 67 మంది విద్యార్థులకు 720 మార్కులకు 720 మార్కులు రావడం అందులో ఆ ఆరుగురు విదా ్యర్థులు హర్యానాలోని ఒకే సెంటర్‌కి సంబందించిన వారు కావడం అనేక అనుమానాలు కలిగిస్తుందని తక్షణమే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై కేంద్ర ప్రభుత్వం స్పందించి మెడికల్ విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రాష్టాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే నీట్ పరీక్షని రద్దుచేయాలని దక్షిణాది రా ్రష్టాల ముఖ్యమంత్రులు చెబుతున్నా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా వేలాది మంది ప్రతిభ కలిగిన విద్యార్థులు మెడికల్ విద్యకు దూరం అవుతున్నారన్నారు. ఈవిద్యాసంవత ్సరం ఎన్టిఏ విడుదల చేసిన ఫలితాలపై పేపర్ లికేజిపై సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో ఏఐఎస్‌ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ శరత్ కుమార్ నగర నాయకులు అభి, మహేంద్ర, సూరి, షఫీ, వీరేష్, కళ్యాణ్, హరిష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దర్గా మస్జీదులో వేసవిముగ్గింపు వేడుకలు



**ఆత్మకూరు జూన్09, ప్రభాతవార్త:** వేసవి సెలవులో ముస్లిం విద్యార్థులకు సంప్రదాయ వృత్తి కోర్సులో నైపుణ్యంను వెలికి తీసి అతి చిన్న వయస్సులోనే వారి భవిష్యత్‌కు బాటలు వేసే విదంగా మేమందరం ముందుంటామని ఆత్మకూరు మైనార్టీ పెద్దలు పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని దర్గా మస్జీదులో వేసవిక్యాంపు ముగ్గింపు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మత గురువులు సమక్షంలో ముగ్గింపు వేడుకలను నిర్వహించారు. అల్తాఫ్ ముఫ్తిసాబ్ అధ్యక్షతన వహించి ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ 40రోజుల పాటు చదువుకున్న విద్యార్థులకు సంప్రదాయవృత్తి కోర్సులు నేర్పించి సమ్మర్ క్యాంపులో ఉత్తమ బోధన చేసిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతిగా సైకిల్, రెండోవ బహుమతిగా కుట్టు మిషన్, గురువులకు మస్జీదు కమిటి పెద్దలకు ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార ్యక్రమంలో మత గురువులతో పాటు విద్యార్థులు, విద్యార్థీనీయుల తల్లిదండ్రులు తదితరులు పాల్గోన్నారు.

## మనమందరం రామోజీరావును స్పూర్తిగా తీసుకోవాలి

**ఆదోని, జూన్ 9, ప్రభాతవార్త**

మనమందరం రామోజీరావును ఒక స్పూర్తిగా తీసుకోవాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన నివాసంలో విలేకర్లతో మాట్లాడుతూ ముందుగా కేంద్రంలో మూడవసారి ప్రధానమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తున్న నరేంద్రమోడీకి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. అలాగే టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు నాల్గోసారి ముఖ్యమంత్రిగా భాద్యతలు చేపడుతున్న సందర్బంగా హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఎన్‌డిఏ కూటమి అభ్యర్థి అయిన ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథికి మంత్రి పదవి రావాలని కోరుకున్నారు. ఈ నెల 12వ తేదీన చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తున్నారని అయితే అదేరోజు నా పుట్టినరోజు జరుపుకుంటున్నందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. ఆరోజు నేను ఊరిలో ఉండనని నా అభిమానులు, కార్యకర్తలు ఎవరు ఇంటి వద్దకు రావదన్నారు.



# మద్యం పాలసీల్లో మార్పు..!


**: పాత పద్ధతిలోనే మద్యం సరఫరా..!?**
**: ఈనెల 14న తుదినిర్ణయం**

**నంద్యాల, జూన్ 9, ప్రభాతవార్త ప్రతినిధి :**
రాష్ట్రంలో తెలుగు దేశం పార్టి అధికారంలోకి వస్తే నాణ్యమైన మద్యంను మద్యం ప్రియులకు అందిస్తామనిచెప్పిన.. విదంగానే మద్యం పాలసీ విధానంలో మార్పులు చేయనుంది. సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుపార్టి అధికారంలోకి వస్తే మద్యం సరపరా విదానమునే మార్చి వేస్తామన్నారు. అందులో బాగంగా సియంఒ దీనిపై కసరత్తు ప్రారంభించింది, దీనిక తుది రూపం ఈ నెల 14వ తేదిన వెలువడనుంది, అందులో బాగంగా పాతవిదానంతోనే మద్యంను సరఫరా చేయనున్నారు. ప్రస్తుతం ఉన్న మద్యం పాలసీని రద్దు చేస్తు నూతన ప్రభుత్వం కొత్త పాలసీని ముందుకు తేనుంది. ఇప్పుడున్న డిస్టిలరీన అన్నింటిని లైసన్సులను రద్దు చేయనుంది, రాష్ట్రంలో ఉన్న 3600 మద్యం దుఖాణాలకు టెండరు ద్వారా ఇవ్వనున్నారు. టెండరు విధానంలో రూరల్ ప్రాంతంలో ఒక షాప్‌కి రూ 45000 అర్బన్ ఏరియాలో 55000రూపాయలు డిపాజిట్ చేసే విదామును ప్రవేశపెట్టనుంది., ఈ డిపాజిట్‌ను తిరిగి చెల్లించరు. కల్తీ లేని మద్యాన్ని తిరిగి పాత బ్రాండ్లను వినియోదారుడికి అందించే విదముగా మార్పులు చేస్తుంది. గత ప్రభుత్వంలో ఊరు పేరు లేని డిస్టలరీస్‌కు పర్మిషన ఇవ్వడముతో ఇష్టారాజ్యంగా దోపిడి చేసిన జగన్ ప్రభుత్వందీనిపై ఎంక్వయిరీ వేయడము జరుగుతోంది. మొత్తం మీద పాత పద్దతిలో నాణ్యమైన మద్యంను త్వరలో మ్యదం ప్రియులకు తెలుగు దేశం ప్రభుత్వం అందించనుంది.



# అధికారం కోల్పోయామని ఆందోళన వద్దు..!

- ప్రభుత్వాలు మారుతూ ఉంటాయి
- నన్ను గెలిపించిన కార్యకర్తలకు అండగా ఉంటా
- ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి
- ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన నౌలకల్ వైసిపి నాయకులు



**పెద్దకడుబూరు, జూన్ 9, ప్రభాతవార్త :**
అధికారం కోల్పోయామని ఆందోళన వద్దని ప్రభుత్వాలు మారడం సహజమని తనను ఎంతో అభిమానంతో వరుసగా నాల్గవసారి ఎమ్మెల్యేగా గెలిపించిన కార్యకర్తలకు అండగా ఉంటానని ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి భరోసా ఇచ్చారు. ఆదివారం మండల పరిధిలోని నౌలకల్ గ్రామానికి చెందిన వైసిపి నాయకులు, కార్యకర్తలు, సర్పంచ్ పల్లవి నరేష్‌కుమార్ గౌడ్ ఆద్వర్యంలో ప్రత్యేక వాహనాల్లో ఎమ్మెల్యే స్వగృహానికి వెళ్లి పూలమాలలు, శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కార్యకర్తలతో మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి గత ఐదేళ్లలో పేదప్రజలకు ఎంతో మేలు చేశాడని అయినా ఇంత ఘోరంగా ఓడిపోతామని రాష్ట్రంలో ఎవ్వరు ఊహించలేదన్నారు. ఏదిఏమైనా ప్రజా తీర్పును గౌరవిద్దామన్నారు. మంత్రాలయం నియోజకవర్గంలో తనపై ఎంతో నమ్మకంతో నాల్గవసారి కూడా ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపించారని మీ రుణం ఎప్పటికీ మర్చిపోలేనిదన్నారు. పెద్దకడుబూరు మండలంలో గత 2019ఎన్నికల్లో తనకు భారీ మెజార్టీ వచ్చినా ఈసారి ఎన్నికల్లో మెజార్టీ రాకపోయినా తన గెలుపుకు అన్ని గ్రామాల వైసిపి నాయకులు, కార్యకర్తలు ఎంతో కృషి చేశారన్నారు. కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా వాళ్ల వెన్నంటే ఉంటానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో నౌలకల్ వైసిపి నాయకులు హనుమప్ప, నాగరాజు, హనుమంతు, ఆంజనేయ, శరణప్ప, వెంకటేష్, రామాంజనేయులు, హుస్సేన్ భాష తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రిని కలిసిన ఎమ్మెల్యే పార్థసారథి



**ఆదోని, జూన్ 9, ప్రభాతవార్త :**
రాష్ట్రంలో బిజెపి నుండి కేంద్రమంత్రి పదవి వరించిన శ్రీనివాస వర్మను నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం ఏర్పడే నూతన మంత్రివర్గంలో చేరుతున్నందుకు అభినందనలు తెలియజేశారు. అలాగే ఆదోని అభివృద్ధికి సహాయ, సహకారాలు అందించాలని కోరారు. తప్పక చేస్తానని ఆయన మాట ఇచ్చారు.

## ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన ఎల్‌కెతండా నాయకులు



**గడివేముల, జూన్09, ప్రభాతవార్త;**
పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యేగా గౌరు చరితా వెంకటరెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపొందడం పట్ల టీడీపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివారం మండలంలోని ఎల్.కె.తండా నాయకుడు, నియోజకవర్గ ఐటీడీపీ స్పోక్స్ పర్సన్ బాబునాయక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గౌరు చరితా వెంకటరెడ్డికి పూలమాలలు, దుశ్శాలువాలు వేసి అభినందనలు తెలియజేశారు. తన గెలుపుకు కృషి చేసిన ప్రతిఒక్కరికీ ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేశారు. నియోజకవర్గంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తండా ఐటీడీపీ నాయకులు సేవానాయక్, వినోద్‌నాయక్, ఎల్.కె.తండా గ్రామం, టీడీపీ యువత, మహిళలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బీవీకి మంత్రి పదవి ఇవ్వాలి
**– మాధవరావు దేశాయ్**

**నందవరం, జూన్ 9, ప్రభాతవార్తః**



కూటమిలో అధిక మెజార్టీతో గెలుపొందిన ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్‌రెడ్డికి అదిష్టానం మంత్రి పదవి ఇవ్వాలంటూ నందవరం టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మాధవరావు దేశాయ్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి స్వర్గీయ బివి మోహన్‌రెడ్డి ఆశయ సాధనంలో భాగంగా ఎమ్మిగనూరు నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలుపొందినటువంటి బీవీ జయ నాగేశ్వర్‌రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని కోరుతున్నామన్నారు. ఈ నియోజకవర్గం నుంచి తన తండ్రి ఐదు సార్లు మంత్రిపదవి చెపట్టి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించారన్నారు. దీన్ని అదిష్టానం గుర్తించి తమ నాయకునికి మంత్రి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

## వ్యక్తిపై దాడి.. కేసు నమోదు

**కొలిమిగుండ్ల, జూన్ 9, ప్రభాతవార్తః**
కొలిమిగుండ్ల మండలం సింగవరం గ్రామంలో అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి వారి వెంట తిరగలేదని అంపినేని హరికృష్ణ అనే వ్యక్తిపై తెలుగుదేశం పార్టీకి చెందిన దొమ్మరి శ్రీరాములు, దొమ్మరి వెంకటసుబ్బయ్య, సురేంద్ర, శంకర్‌రెడ్డి మరో ముగ్గురు ఇంటిమీదకు దౌర్జన్యంగా వచ్చి నా భర్తను ఎన్నికల్లో మా వెంట తిరగకుండా వైసీపీ వారి వెంట తిరుగుతావా అంటూ కట్టెలతో, రాడ్లతో నాభర్త అంపినేని హరికృష్ణపై దాడిచేసి కొడుతుండగా వారిని నేను అడ్డుకోవడానికి వెళ్లగా నా తలపై కూడ కట్టెతో కొట్టి రక్తగాయం చేశారని అంపినేని తిరుపతమ్మ వాపోయారు. తిరుపతమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొలిమిగుండ్ల సిఐ గోపినాథ్‌రెడ్డి కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు తెలిపారు. గాయపడిన ఇద్దరిని బనగానపల్లె ప్రభుత్వాసుపత్రిలో చికిత్స తీసుకొని మెరుగైన చికిత్స నిమిత్తం కర్నూలు కిమ్స్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్నారు.

## బిజెపి అధ్యక్షులు పురందేశ్వరిని కలిసిన ఎమ్మెల్యే పార్థసారథి



**ఆదోని, జూన్ 9, ప్రభాతవార్త :**
ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఆదోని ఎమ్మెల్యేగా విజయం సాధించిన ఎన్‌డిఏ కూటమి అభ్యర్థి డాక్టర్ పార్థసారథి ఆదివారం భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పురందేశ్వరిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఆదోని నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని పురందేశ్వరిని కోరినట్లు ఎమ్మెల్యే పార్థసారథి తెలిపారు. అలాగే మంత్రి మధుకర్‌ను కలిసి ధన్యవాదాలు తెలిపారు.

# భయపెడితే కూడా.. భయపడినట్లు నటించారు..!

**- ఆదోని ప్రజలు ఎన్‌డిఏ కూటమికి తీర్పునిచ్చారు**



**ఆదోని, జూన్ 9, ప్రభాతవార్త**
ఎన్నికల ముందు వైసిపి అధికార పార్టీ నాయకులు ప్రజలను భయపెడితే ప్రజలు భయపడినట్లు నటించి ఎన్‌డిఏ కూటమికి ప్రజలు తీర్పునిచ్చారని జనసేన పార్టీ ఇంచార్జ్ మల్లప్ప అన్నారు. ఆదివారం స్థానిక జనసేన కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మల్లప్ప మాట్లాడుతూ రాష్ట్రంలో జనసేన పార్టీ పోటీ చేసిన అన్ని స్థానాల్లో గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. దేశంలో మోడీ, రాష్ట్రంలో నారా చంద్రబాబునాయుడు, ఆదోనిలో డాక్టర్ పార్థసారథిలు పదవులు అలంకరించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్ర రాజకీయాల్లో గేమ్ చేంజర్ అయినటువంటి పవన్ కళ్యాణ్ ఎన్నో త్యాగాలు, ఎన్నో అవమానాలు భరించి, సమిష్టిగా ఓటు బ్యాంక్ చీలకూడదు, చీలితే ఆంధ్ర రాష్ట్రం ఇబ్బందుల్లో కూరుకుంటుందని రెండు చేతులతో కాపాడిన మా అధినేత పవన్ కళ్యాణ్ రాబోయే ఐదేళ్లలో అధికారంలో ఉంటూ ప్రతిపక్ష పాత్ర కూడా పోషించడం గర్వంగా ఉందనా న్నరు. ఆదోని నియోజకవర్గం అత్యధిక మెజార్టీతో చరిత్ర సృష్టించిందన్నారు. దుర్మార్గపాలనను అంతమోదించడానికి, భయపెట్టిన ప్రజలు భయపడుతున్నట్లు నటిస్తూ సైలెంట్ ఓటుతో బుద్ధిచెప్పడం జరిగిందన్నారు. కూటమి ఏర్పడక ముందు సంక్షేమం, అభివృద్ధి వైపు నడిపించడానికి జనసేన భాద్యత తీసుకుంటుందన్న మాటను గుర్తుచేశారు. రెండ్రోజులుగా పట్టణంలో జరుగుతున్న పరిణామాలను చూస్తున్నామని వాటిపై ఎవరు కూడా ఆందోళన చెందవద్దని కూటమి కార్యకర్తలకు తెలియజేశారు. ఈ విషయంపై మీనాక్షినాయుడుతో మాట్లాడగా ఆయన మాట్లాడుతూ సాధారణంగా అధికారంలో రావడానికి కసిగా పని చేసిన గ్రామ, వార్డు కార్యకర్తలు నియోజకవర్గ సంక్షేమంతో పాటు కార్యకర్తల సంక్షేమం ముఖ్యం కాబట్టి, ప్రజలకు వారధిగా ఉండేది వారే కాబట్టి ఆశించడంలో తప్పులేదని, వారు వచ్చి నన్ను సంప్రదించిన నేను ఎవరికి కూడా ఎలాంటి హామీ ఇవ్వలేదన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి ప్రమాణస్వీకారం చేశక జనసేన, బిజెపి, టిడిపి ముగ్గురు కలిసి కూలంకుషంగా చర్చించినప్పటికీ తుదినిర్ణయం ఎమ్మెల్యేదే అని చెప్పడం జరిగిందన్నారు. అధికారం కోల్పోయిన వారు పార్టీలో చేరడానికి వస్తే ఆహ్వానిస్తామని కానీ అసలైన కార్యకర్తలకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఐదేళ్ల పాటు ఇబ్బందులకు గురిచేసిన వారిని మాత్రం వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. భౌతిక దాడులకు మేము పూర్తిగా వ్యతిరేకమన్నారు. వైసిపి కార్యకర్తలను కూడా ఆదోని ప్రజలుగానే చూస్తామన్నారు. వైసిపిలో ఉన్న వారందరు చెడ్డవారు కాదని వారిలో మంచివారు ఉన్నారన్నారు. ఇప్పటికైనా వైసిపి నాయకులు ఆరోగ్యకరమైన రాజకీయం చేయాలి కానీ దౌర్జన్యాలు చేస్తే ప్రజలు గమనిస్తారన్నారు. చిన్నచిన్న పొరబాట్లు, తడబాట్లు జరగడం సహజమని, వాటిని సరిదిద్దుకుని ఎమ్మెల్యేకు మచ్చ లేకుండా చేస్తామన్నారు. ఆదోని అభివృద్ధిపై ఎమ్మెల్యే పార్థసారథికి క్లారిటీ ఉందన్నారు. ఆయన నాతో మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చడానికి కూటమితో ముందుకు వెళ్లి మాట నిలబెట్టుకుంటారన్నారు. ఏదిఏమైనా మార్పుకు పట్టం కట్టిన ప్రజల కోసమే కూటమి పని చేస్తుందనా న్నరు. ఈ సమావేశంలో రేణువర్మ, నెల్లిబండ రాజశేఖర్, చంద్రశేఖర్, విక్రమ్, శ్యామ్, హరి, వెంకటేష్, ఎల్లప్ప, తిరుమలరెడ్డి, వలి, శ్రీనివాసులు, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో నిబద్ధతతో కూడిన పాలన అందిస్తాం - ఇరిగెల



**చాగలమర్రి ,జూన్ 9, ప్రభాతవార్త:**
రాష్ట్రంలో ఏర్పడబోయే ఎన్డీయే మిత్రపక్షాల కూటమి ప్రభుత్వంలో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా నీతి నిజాయితీతో, నిబద్ధతతో కూడిన పాలన అందిస్తామని ఆళ్లగడ్డ నియోజకవర్గ జనసేన కన్వీనర్ ఇరిగెల రాంపుల్లారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక హైవే వద్ద ఉన్న సీఎస్ డాబా వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలనకు ప్రజలు చరమగీతం పాడారన్నారు. అందువల్లనే కూటమి ప్రభుత్వానికి మద్దతు పలికి అఖండ విజయాన్ని కట్టబెట్టడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వంలో ఏ ఒక్కరికి అన్యాయం జరగకుండా ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాలతోపాటు మరిన్ని పథకాలు ప్రజల చెంతకు చేర్చడం జరుగుతుందన్నారు. ఈ విషయాన్ని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌లు ఇరువురు కూడా చెప్పడం జరిగిందన్నారు. కూటమి అభ్యర్థికి ఇంత అఖండ మెజార్టీని కట్టబెట్టడంతో ఆళ్లగడ్డ నియోజకవర్గ ప్రజలకు ఆయన అభినందనలు తెలియజేశారు. గత ప్రభుత్వంలో రాక్షస పాలనతోపాటు విచ్చలవిడిగా ప్రజల సొమ్మును దోచుకోవడం జరిగిందన్నారు. అందువల్లనే వారికి ప్రతిపక్ష హోదా కూడా లేకుండా ప్రజలు బుద్ధి చెప్పారన్నారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పార్టీని ప్రజాక్షేత్రంలో గ్రామస్థాయి నుండి బలోపేతం చేసేందుకు అడుగులు ముందుకు వేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఏర్పాటు కాకముందే సూపర్ సిక్స్ పథకాలు అందవని విమర్శిస్తున్న వారికి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అన్ని పథకాలు ప్రజలకు అందించి అనుమానాలను నివృత్తి చేయడం జరుగుతుందన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో గత ప్రభుత్వంలో నాయకులు ఏకపక్ష పాలన చేయడం వల్లనే ఘోరంగా ఓటమి పాలయ్యారన్నారు. పార్టీలకు అతీతంగానే కూటమి ప్రభుత్వ పాలన ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ జనసేన నాయకులు ఇరిగెల సూర్యనారాయణరెడ్డి, జున్ను ప్రసాదరెడ్డి, సుబ్బయ్య, ఉప్పు మాబాషా, అబ్దుల్, రసూల్, షాకీర్, బాబన్, షరీఫ్, అబ్దుల్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీ సిద్ధాంతాలు కలిగిన పార్టీ

**- ఆదోనిని అభివృద్ధి పథంలో నడిపిస్తాం**
**- మాజీ ఎమ్మెల్యే ప్రకాష్‌జైన్**

**ఆదోనిలీగల్, జూన్09, ప్రభాతవార్త;**



భారతీయ జనతా పార్టీ క్రమశిక్షణ, సిద్ధాంతాలు కలిగిన పార్టీ అని, ఆ పార్టీ ఆదోనిలో గెలవడం ఎంతో హర్షణీయమని మా ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి ఆధ్వర్యంలో ఆదోనిని అభివృద్ధి పథంలో నడిపాసత్మని మాజీ ఎమ్మెల్యే ప్రకాష్‌జైన్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రకాష్‌జైన్ మాట్లాడారు. నరేంద్రమోదీ ప్రధానమంత్రిగా ప్రమాణస్వీకారం చేయడం ఇది మూడోసారి అని, ఎంతో సంతోసంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. కూటమి నాయకుల సమిష్టి ఆలోచనలతోనే ఎమ్మెల్యే పార్థసారథి ఆదోని అభివృద్ధి పథంలో నడిపించడానికి వంద శాతం కృషి చేస్తామన్నారు. పార్టీలకు అతీతంగా ఆదోని ప్రజల సమస్యలను పరిష్కరించడం కోసం తమ ఎమ్మెల్యే ముందుంటామన్నారు. సీఎంగా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం అయిన వెంటనే ఆదోని ప్రాంత సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అర్ధాంతరంగా నిలిచిపోయిన టిడ్కో ఇళ్లను హక్కుదారులకు అందించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. బైపాస్ రోడ్డు సమస్య కూడా త్వరలోనే ముగించడం జరుగుతుందన్నారు. ఇటీవల కొందరు కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతున్నట్లు తమదృష్టికి వచ్చిందన్నారు. స్టోర్‌లు, వంట నిర్వాహకం లాంటివి వదిలించి వాటిని చేజిక్కించుకోవాలని చూస్తున్నారని, ఇది మంచి పద్ధతి కాదన్నారు. ఇలా చేస్తే పార్టీకి చెడ్డ పేరు వస్తుందన్నారు కూటమి కార్యకర్తలు, నాయకులు క్రమశిక్షనగా బాధ్యతగా ఓపికతో ఉండాలన్నారు. తమ ఎమ్మెల్యే వచ్చాక సమావేశమై ఆదోని అభివృద్ధిపై చర్చిస్తామన్నారు. ఎవరైనా కానీ గాలిమాటలు నమ్మి మోసపోకూడదన్నారు. ప్రస్తుతం ఎమ్మెల్యే ఒక డాక్టర్ కనుక ఆయన ఆధ్వర్యంలో ఆదోనిలో ప్రజల సౌకర్యార్థం సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని నిర్మించడానికి ప్రనాళికలు తయారు చేస్తామన్నారు.. పేద ప్రజల వైద్యం కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఆదోనిలోనే ఈ ఐదేళ్ల కాలంలో అద్భుతమైన ఆస్పత్రిని నిర్మిస్తామన్నారు. ఆదోనిలో స్పిన్నింగ్ మిల్లులు లేవని, ఎన్‌టీసీకి సంబంధించిన నా స్థలం ఉన్నందున ఆ స్థలంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో స్పిన్నింగ్ మిల్లు నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. ప్రజల సహకారంతోనే ఈ ఐదేళ్ల కాలంలో ఆదోనిని మోడల్ ఆధునిక మార్చడానికి ప్రయత్నాలు చేస్తామన్నారు. కార్మికుల సంక్షేమం కోసం కొత్తగా ఈఎస్ఐ ఆస్పత్రిని కూడా నిర్మించడానికి ఎమ్మెల్యేతో చర్చిస్తామన్నారు. ఆదోని ప్రజల సంక్షేమం కోసం ఎమ్మెల్యే కట్టుబడి ఉంటారన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ సమావేశంలో మైనార్టీ మోర్చా పట్టణాధ్యక్షులు అబ్దుల్‌సత్తార్, జిల్లా మైనార్టీ మోర్చా జనరల్ సెక్రటరీ రషీద్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం



**మంత్రాలయం, జూన్ 9, ప్రభాతవార్త:**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠం సమీపంలో ప్రవహిస్తున్న తుంగభద్ర నది సమీపంలో ఓ గుర్తు తెలియని మృతదేహం లభ్యమైనట్లు మంత్రాలయం ఎస్ఐ గోపినాథ్ ఆదివారం విలేకరులకు తెలిపారు. మృతి చెందిన వ్యక్తికి సుమారు 50 స ం.ల వయసు ఉంటుందన్నారు. మృతి చెందిన వ్యక్తి ఎరుపురంగు అంగీ, లుంగీ ధరించినట్లు తెలిపారు. గుర్తు తెలియని మృతదేహంగా కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## ఇంటికి తాళం వేస్తే ఖతం

**నంద్యాల క్రైం, జూన్ 9, ప్రభాతవార్తః**
నంద్యాల పట్టణంలో ఇళ్లు సర్వం దోపిడికి పాల్పడుతున్న వైనం నంద్యాల సరస్వతీనగర్‌లో చోటుచేసుకుంది. టూటౌన్ పోలీస్‌స్టేషన్ సిఐ రాజారెడ్డి వివరాల మేరకు టూటౌన్ పోలీస్‌స్టేషన్‌పరిధిలోని సరస్వతీనగర్‌లో ఇంట్లో జొరబడి 24 తులాల బంగారు దోపిడికి పాల్పడ్డారు. కుటుంబ సభ్యులతో కలిసి రామిరెడ్డి ఇంట్లో నిద్రిస్తుండగా గుర్తుతెలియని దొంగలు ఇంట్లో జొరబడి బీరువాను పగలగొట్టి అందులో బంగారు అభరణాల దొంగతనానికి పాల్పడ్డారు. ఉదయం లేచి బీరువాను చూడగా అభరణాలు మాయం అయినట్లు తెలిపారు. ఆదివారం ఉదయం రామిరెడ్డి టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో దొంగతనంపై సిఐకి ఫిర్యాదు చేశారు. ఈమేరకు టూటౌన్ సిఐ రాజారెడ్డి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## బొమ్మిరెడ్డిపల్లిలో.. టీడీపీ యువనాయకుడి హత్య..



**వెల్దుర్తి జూన్ 9, ప్రభాతవార్తః**
వెల్దుర్తి మండలంలో ని బొమ్మిరెడ్డిపల్లిలో ఆదివారం సాయంత్రం జిల్లా టీడీపీ నేత సుబ్బరాయుడు అన్న కొడుకు టీడీపీ యువ నాయకులు గిరినాథ్ చౌదరి హత్యకు గురి అయ్యాడు. అదే గ్రామం లో ఉన్న ఎస్సీ కాలనీలో గిరినాథ్ చౌదరి, కల్యాణ్ మీద వైఎస్సార్‌సీపీ వర్గీయులు మారణ ఆయుధాలతో దాడి చేయగా గిరినాథ్ చౌదరి(29) చనిపోగా.. అతని సోదరుడు కళ్యాణ్ గాయలకు గురి అయ్యాడు అతణ్ణి కర్నూలు వైద్య సేవలకు తరలించి నట్లు కుటుంబ సభ్యులు తెలియజేశారు. ఈ సంఘటన పై కర్నూలు జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ సార్, బొమ్మిరెడ్డిపల్లికి వెళ్లి బాధ్యులతో మాట్లడి వివరాలు తెలియజేసారు. ఈ హత్యపై కేసు నమోదు చేసి దర్యాప్తుచేపడతామన్నారు. మృతదేహంను వెల్దుర్తి సీహెచ్‌సీలో ఉంచారు,.



# కార్యకర్తలకు అండగా ఉంటా - కాటసాని రాంభూపాల్‌రెడ్డి



**కర్నూలుకలెక్టరేట్ ,జూన్ 9, ప్రభాతవార్త:**
పాణ్యం నియోజకవర్గంలోని ప్రతి వైఎస్సార్‌సీపీ కార్యకర్తను కాపాడుకుంటానని అలాగే అండగా ఉంటానని కాటసాని రాంభూపాల్‌రెడ్డి తెలిపారు. ఆదివారం కాటసాని రాంభూపాల్‌రెడ్డి స్వగృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి మాట్లాడుతూ కల్లూరు మండల పరిధిలోకి వచ్చే 16 మంది కార్పొరేటర్లు మరియు కార్యకర్తలతో సమావేశాన్ని ఏర్పాటుచేసి గత ఎన్నికల్లో పార్టీ ఓడిపోవడానికి గల కారణాలను వివరిస్తూ పార్టీ ఓటమికి ఎవరు కూడా నిరుత్సాహపడవద్దని రానున్న రోజులు పార్టీ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటుందని ప్రతి కార్యకర్తను కాపాడుకుంటుందని అభయమిచ్చారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను మరియు అభివృద్ధిని మరిచి ప్రజలు వైఎస్సార్‌సీపీ పార్టీని ఓటమిపాలు చేశారని అలాగే ముఖ్యంగా ల్యాండ్ టైటిల్ యాక్ట్ మా కొంపముంచిందని తెలుగుదేశం పార్టీ చేసిన అసత్య ఆరోపణలను గ్రామాల్లోని రైతులు, ప్రజలు నమ్మారని అందువల్లన ప్రజలు వైసీపీని ఓడించారని ఇసుక పాలసీ పైన మరియు లిక్కర్ పాలసీ పైనా ప్రభుత్వ తప్పిదాలు ఉన్నాయని మా సూచనలను, సహాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పట్టించుకోలేదని అలాగే ముఖ్యమంత్రి సలహాదారులు మరియు అధికారులు నియోజకవర్గాల్లోని సమస్యలను వివరించడానికి వెళితే అధికారుల నుండి స్పందన కరువైందని అందుకే ఓటమి చెందామని ఎన్డీయే కూటమి అమలుపరుస్తామన్న సూపర్‌సిక్స్ పథకాలకు ముఖ్యంగా మహిళలు, ప్రజలు ఆకర్షితులై కూటమికి పట్టంకట్టారని, కూటమి ప్రభుత్వ మేనిఫెస్టో అమలు సక్రమంగా జరగాలని అలా చేయని పక్షంలో ప్రజల తరుపున పోరాటానికి మేం సిద్దంగా ఉంటామని తెలిపారు. అధికార పక్ష పార్టీ వారు మా కార్యకర్తలను ఎటువంటి ఇబ్బందులకు గురిచేసినా, దాడులు చేసినా సహించమని తిరుగుబాటు చేస్తామని కాబట్టి ప్రతిఒక్కరు కూడా పార్టీ కోసం పాటుపడాలని తెలిపారు. అనంతరం రాబోవు కాలంలో చేయాల్సిన కార్యాచరణ గురించి పార్టీ కార్యకర్తలతో, నాయకులతో చర్చించడం జరిగింది.